ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.24.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో దేవాలయాల పవిత్రతను కాపాడుతూ మరింత అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.

2. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి.. ఉపఎన్నికల్లో గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు డిమాండ్ చేశారు.

3. రాష్ట్రంలో ప్రయాణికులకు వివిధ రకాల బస్సుల్లో 10 శాతం నుంచి 15 శాతం వరకు ప్రయాణ ఛార్జీల్లో రాయితీలు కల్పిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రకటించింది.

4. వాయువ్య బంగాళాఖాతంలో రాగల 24 గంటల్లో మరో అల్పపీడనం ఏర్పడుతుందని భారత వాతావరణ శాఖ తెలియజేసింది.

**వాకిటి శ్రీహరి**

రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి వాటి పవిత్రతను కాపాడే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విధానాలను అవలంబిస్తోందని రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణ పేట జిల్లా మక్తల్ లోని పురాతనమైన శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న ఈ ఆలయానికి పునర్వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పురాతన ఆలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం సంకల్పించిందని ఆయన వెల్లడించారు.

PTC, MBNR

తారక రామా రావు

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసి.. ఉపఎన్నికల్లో గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపఎన్నికలకు వెళ్లే ధైర్యం చేయలేకపోతున్నారని, రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని.. ఆయన అన్నారు.

DESK

సురవరం సుధాకర్ రెడ్డి(CM)

సురవరం సుధాకర్ రెడ్డి మరణం తెలంగాణకు తీరని లోటని, నిబద్ధత, నిజాయితీ కలిగిన కమ్యూనిస్టు యోధుడిగా ఆయన కీర్తి చిరస్థాయిగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రాజీలేని సిద్ధాంతపరమైన పోరాటాన్ని చేసి ఆయన పేద ప్రజల ఆత్మీయబంధువుగా.. అందరి అభిమానాన్ని చూరగొన్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈరోజు మగ్దుం భవన్ లో సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. సురవరం సుధాకర్ రెడ్డి పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా మంత్రి వర్గంలో చర్చించి సముచిత నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. కాగా, ఈ సాయంత్రం హైదరాబాద్ హిమాయత్ నగర్లోని మగ్దుం భవన్ నుంచి సుధాకర్ రెడ్డి అంతిమయాత్ర ఆరంభమై.. గాంధీ వైద్యశాల వరకు కొనసాగింది. కుటుంబసభ్యులు సుధాకర్ భౌతిక కాయాన్ని.. వైద్య విద్యార్థుల పరిశోధన కోసం గాంధీ వైద్య కళాశాలకు అప్పగించారు.

DESK

RTC DISCOUNT:

వివిధ రకాల బస్సుల్లో ప్రయాణికులకు రాయితీలు కల్పిస్తున్నట్లుగా తెలంగాణ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే లహరి నాన్ ac, సూపర్ లగ్జరీ బస్సుల్లో 15%, లహరి ఏసి , రాజధాని ఏసీ బస్సుల్లో ప్రయాణ చార్జీల్లో 10% డిస్కౌంట్ వర్తిస్తుందని తెలియజేసింది.

DESK

NAALA

సికింద్రాబాద్ ప్యాట్నీ నాలా విస్తరణ పనులను హైడ్రా కమిషనర్ కేవీ రంగనాథ్ పరిశీలించారు. నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నాలా పనులు పూర్తయితే ఏడు కాలనీలకు వర్షాకాలంలో వరద ముప్పు నుంచి ఉపశమనం లభిస్తుందని ఆయన తెలియజేశారు.

DESK

INCOME TAX

2024- 25 ఆర్థిక సంవత్సరంలో దేశంలో అత్యధిక శాతం ఆదాయ పన్ను చెల్లింపుదారులున్న టాప్ టెన్ రాష్ట్రాలలో కర్ణాటక మొదటి స్థానంలో ఉంది. రెండవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచింది. ఆ తర్వాత జార్ఖండ్, తమిళనాడు, ఢిల్లీ, పుదుచ్చేరి, ఒడిశా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఉన్నాయి. వార్షిక 12 లక్షల నుంచి 50 లక్షల వరకు ఉన్న ఆదాయపన్ను చెల్లింపుదారుల గణాంకాలను ఈ డేటా కోసం పరిగణలోకి తీసుకున్నారు.

DESK

హరీశ్ రావు

రాష్ట్రంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో గ్రామాల్లో వైరల్, డెంగ్యూ జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని తక్షణమే వైద్యారోగ్యశాఖ ఈ విషయంపై దృష్టి సారించాలని ఆయన

డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్య విషయాలపై వెంటనే ప్రభుత్వం సమీక్ష నిర్వహించాలని ఆయన కోరారు.

byte

DESK

THIRUMALA

తిరుమల శ్రీవారి భక్తులకు నవంబర్ నెల కు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను రేపు ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అలాగే రేపు మధ్యాహ్నం 3 గంటలకు వసతి గదులకు సంబంధించిన బుకింగ్ విడుదల అవుతుంది.

DESK

జలమండలి

హైదరాబాద్ జలమండలిలో కృత్రిమ మేథను వినియోగిస్తూ.. ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరిస్తున్నామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అన్నారు. ఎక్కువగా ఏ అంశాలపై సమస్యలు వస్తున్నాయో.. ఏ ప్రాంతాల నుంచి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నాయో విశ్లేషిస్తున్నామని ఆయన అన్నారు.

DESK

రాజన్న సిరిసిల్లా

రైతులు తక్కువ యూరియాను వినియోగించడంతో పాటు సాగు ఖర్చులు తగ్గించుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా , వేములవాడ రూరల్ మండల వ్యవసాయ

అధికారిణి వినీత  అన్నారు. యూరియాను అధికంగా వినియోగించడం వల్ల భూసారం తగ్గుతుందని ఆమె అన్నారు.

BYTE(వినీత, వ్యవసాయ అధికారి)

PTC, రాజన్న సిరిసిల్ల

ఖైరతాబాద్ గణేశ్

హైదరాబాద్ ఖైరతాబాద్ లో ప్రతిష్టించే మహా గణేశ్ విగ్రహం తుది మెరుగులు దిద్దుకుంటోంది. ఈసారి శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా 69 అడుగుల ఎత్తు, 28 అడుగుల వెడల్పుతో బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల, త్రిశక్తి స్వరూపాల సమేతుడిగా విగ్రహాన్ని రూపొందించారు. ఈ నెల 27వ తేదీన వినాయకచవితి నాడు విగ్రహ ప్రతిష్టాపన నిర్వహిస్తారు.

DESK

కామిక్ కాన్

పిల్లలతో పాటు పెద్దలను సైతం అలరించే కామిక్, కార్టూన్ పాత్రల వేదిక.. కామిక్ కాన్ వేడుకను హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ పోటీల కోసం ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి. సృజనాత్మకత, నైపుణ్యాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

DESK

వాతావరణం

వాయువ్య బంగాళాఖాతంలో  రాగల 24 గంటల్లో మరో అల్పపీడనం   ఏర్పడుతుందని భారత వాతావరణ శాఖ తెలియజేసింది.  దీనివల్ల తెలంగాణలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.    హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయని,  ఉమ్మడి ఆదిలాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

DESK

వరంగల్ పోలీస్ కమిషనర్

విద్యాసంస్థల్లో  ర్యాగింగ్ కు పాల్పడటాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని.. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యా సంస్థల నుంచి బహిష్కరిస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ర్యాగింగ్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని.. వివరించారు.

PTC, వరంగల్